


# మనం





కృష్ణా / గుంటూరు

ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు



శనివారం | 2 | ఆగస్టు | 2025 | పేజీలు: 6


## ప్రారంభమైన సిపిఐ జిల్లా మహాసభలు



6 లో



2 లో

# ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు..

- అద్భుతమైన పుష్పాలంకరణ
- శ్రావణం సందర్భంగా ప్రత్యేక పూజలు
- భక్తులతో నిండిపోయిన ఆలయ ప్రాంగణం
- అమ్మవారికి విశేష కుంకుమార్చనలు
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు

-విజయవాడ పశ్చిమ, మనం న్యూస్

## ఏడి ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**మైలవరం ఆగస్టు 01 మనం న్యూస్:** స్థానిక సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టుకు ప్రభుత్వం తరఫున కేసులు వాదించుటకు సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏజీపీగా ప్రస్తుత ఏజీపీ పివి సాంబశివరావు నుండి ఏడీ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. పలువురు న్యాయవాదులు హర్షాలు ప్రకటించారు.



5 లో

## సీఎం రైతు పక్షపాతి

ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు నేత చెరుకూరి రాజేశ్వరరావు



5 లో

## 15వరకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్

- అసాధారణ ప్రతిభా విజయాలు కలిగిన చిన్నారులకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్
- కేంద్ర ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి త్రిప్తి గుర్హ

## బంగారు కలలకు... రోజా రంగుల రెక్కలు

6 లో



పీ4లో మేము సైతమంటూ ముందుకొచ్చిన రోజ్ సొసైటీ

## ఎజైల్ సెక్యూరిటీ సిబ్బందికి ఇది కొత్త కాదు



6 లో

## పింగళి వెంకయ్య చరిత్ర చిత్రపటాన్ని ఆవిష్కరించిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్

6 లో



# సంక్షేమంలో సమున్నత పయనానికి చిరునామా కూటమి ప్రభుత్వం

- **ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంలో సమున్నత పయనానికి చిరునామా కూటమి ప్రభుత్వమని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం నాడు పెన్షన్ల పంపిణీలో పాల్గని ఆమె నూతనంగా మంజూరయిన పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 1 లక్షా 16 వేల నూతన వితంతు పెన్షన్లను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్లో తన నిబద్ధతను చాటుకుంటోందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, సంక్షేమ కార్యక్రమాలను విస్మరించకుండా పేద, అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలను ఉన్నతం చేయడానికి కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. ఈ క్రమంలో, నందిగామ పట్టణంలోని 16వ వార్డు దుర్గానగర్లో ఆమె కూటమి నేతలతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లను స్వయంగా పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ కింద ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్న పెన్షన్ ఎంతో మందికి జీవనాధారంగా మారిందని అన్నారు. ఈ స్కీమ్ ద్వారా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి ఆర్థిక సహాయం అందించబడుతోందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద వితంతువులకు నెలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, పూర్తి వైకల్యం ఉన్నవారికి మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.10,000 వరకు పెన్షన్ అందించబడు తోందన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 1 (మనం న్యూస్):** కూటమి నేతలతో కలిసి అందించిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ 47 వ డివిజన్ కుండల మార్కెట్ ప్రాంతానికి చెందిన పేద విద్యార్థులకు సుజనా ఫౌండేషన్ తరపున నోట్ పుస్తకాలు అందజేశారు. భర్త లేకపోవడంతో ,ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థుల తల్లి గృహిణి లక్ష్మి నోట్ పుస్తకాలు కొనలేక అనేక ఇబ్బందులు పడుతుంది. విషయాన్ని తెలుసుకున్న 48 వ డివిజన్ బీజేపీ మండల అధ్యక్షుడు దేవిన హరిప్రసాద్ ఎన్డీఏ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు. సుజనా ఫౌండేషన్ ద్వారా నోట్ పుస్తకాలను ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ చేతుల మీదుగా విద్యార్థుల తల్లి లక్ష్మి కు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. ఆర్థిక సమస్యల కారణంగా నోటు పుస్తకాలు కొనలేని పేద విద్యార్థులకు సాయం అందించడం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని అడ్డూరి శ్రీరామ్ తెలిపారు. సాయం అందించిన ఎమ్మెల్యే సుజనా కు విద్యార్థుల తల్లి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపింది.

# ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్త జనం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 01 (మనం న్యూస్):** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వర స్వామి వారల దేవస్థానం, పవిత్ర శ్రావణమాస రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని భక్తులతో కళకళలాడింది. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. శ్రావణమాసం సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించేందుకు ఆలయానికి తరలివచ్చారు.

## అద్భుతమైన పుష్పాలంకరణ

శ్రావణ రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయం లోపల, ప్రధాన ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పుష్పాలంకరణలు చేశారు. వివిధ రకాల పూలతో తీర్చిదిద్దిన అలంకరణలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పుష్పాలంకణం అమ్మవారి ఆలయం సౌందర్యాన్ని మరింతగా పెంచింది, భక్తి పారవశ్యాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక కుంకుమార్చనలు జరిగాయి. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు. శ్రావణమాసం అంతటా ప్రతిరోజు ఉదయం 7 నుండి సాయత్రం 5 గంటల వరకు విశేష కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణ రెండవ శుక్రవారం కావడంతో, ఆలయానికి భక్తుల రద్దీ అధికంగా ఉంది. సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. రద్దీని నియంత్రించడానికి ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు, కార్యనిర్వహణాధికారి వాకీటాకీ వినియోగించి ఆలయ సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ భక్తుల రద్దీని సులభతరం చేస్తున్నారు. కార్యనిర్వహణాధికారి దర్శనం కోసం క్యూలలో నిలబడిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. శ్రావణమాసం అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసం, ఈ మాసంలో పూజలు చేయడం వల్ల అష్టైశ్వర్యాలు, సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా శ్రావణ శుక్రవారాలలో అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని నమ్ముతారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రావణమాసం రెండవ శుక్రవారం రోజున దుర్గా మల్లేశ్వర స్వామి వారల దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, పుష్పాలంకరణలు, భక్తుల రద్దీ ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత పెంచాయి. ఈ మాసమంతా భక్తులకు నిరంతరాయంగా దర్శనం, పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. రాబోవు వారములోజరుగు కార్యక్రమములు. ఈ నెల ద 8 నుండి 10 వరకు యాగశాల నందు పవిత్రోత్సవములను పురస్కరించుకొని దేవస్థానము నందు నిర్వహించు అన్ని ఆర్జితసేవలు (ప్రత్యక్షము, పరోక్షము)ను నిలుపుదల చేశారు.

# లబ్బీపేటలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- **డివిజన్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటుగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం**
- **19వ డివిజన్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



**విజయవాడ తూర్పు, ఆగస్టు 01 (మనం న్యూస్):** నియోజకవర్గంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న లబ్బీపేటలోని సమస్యలను పరిష్కరించడంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తానని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ లబ్బీపేట పైడియ్య వీధి చివర రైస్మిల్ ఏరియాలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి ఏడాది కూటమి ప్రభుత్వ హాయంలో అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను అందచేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు ఎలా ఉందో స్వయంగా స్థానికులను అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెల్సుకుని పరిష్కరించాలనే చిత్తశుద్ధితో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ డివిజన్లో స్థానికులు చాలా మంది రోడ్లు ఇరుకుగా ఉన్నాయని దాని వల్ల ట్రాఫిక్ తలెత్తుతోందని తనకు తెలియజేశారన్నారు. పైడియ్య వీధితో పాటుగా డివిజన్లోని పలు రహదారులు చాలా ఇరుకుగా ఉన్నాయని దాని వల్ల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని చెప్పారన్నారు. అంతేకాకుండా ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక వాహనం, వైద్య సేవల కోసం అంబులెన్స్ సైతం ఈ రహదారుల్లోకి రాలేని పరిస్థితి అని తెలియజేశారన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఇరిగేషన్ స్థలంలో కొంత మేర రోడ్డును అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యకు కొంత వరకుపరిష్కారం లభించినట్లు అవుతుందన్నారు. దీనిపై ఉన్న సాధ్యాసాధ్యల గురించి త్వరలోనే ఇరిగేషన్ శాఖ, కార్పొరేషన్ అధికారులతో కలిసి పర్యటించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అందువల్ల ఈ అంశాన్ని కూడా తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్ళి సానుకూలంగా స్పందించేలా చూస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హామీ ఇచ్చారు. అదే విధంగా డివిజన్లో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేయాలని స్థానికులు కోరారని, దానిని కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో భాగం సాయి ప్రసాద్, ఎస్.ఫిరోజ్, కొమ్మారెడ్డి సీతారెడ్డి, దున్నా రత్నం, ఖలీల్, ఎస్కె.కలాం, అడపా నాగేంద్ర, ప్రభాకర్, షేక్ నాగూర్, షిరాజ్తో పాటుగా కూటమి పార్టీలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం చూడలకే జగన్ విమర్శలు చేస్తున్నాడు



- **ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 01 (మనం న్యూస్)** శుక్రవారం ఉదయం సింగ్ నగర్ లోని గుజ్జల సరళాదేవి కళ్యాణమండపంలో కొత్తగా 416 వితంతు పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 1 లక్షా 16 వేల నూతన వితంతు పెన్షన్లను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్లో తన నిబద్ధతను చాటుకుంటోందని అన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, సంక్షేమ కార్యక్రమాలను విస్మరించకుండా పేద, అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలను ఉన్నతం చేయడానికి ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా లక్ష మందికి వితంతు పింఛన్లు మంజూరు



- **ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**గన్నవరం, ఆగస్టు 01 (మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 1.09 లక్షల మంది వితంతువులకు స్పౌజ్ పింఛన్లను ఈనెల నుండి పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో శుక్రవారం ఉదయం కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పింఛన్ లను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా లబ్ధిదారులు అందించారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. లబ్ధిదారులను, స్థానికులను ఆప్యాయంగా పలకరించిన యార్లగడ్డ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒకటవ తేదీ పబ్లిక్ హాలిడే అయితే ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము ఇంటి వద్దకు వెళ్లి అందిస్తూ వారికి ఆసరాగా నిలుస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్ష వైసీపీ కుట్రలు చేయడం శోచనీయమన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన ప్రతిపక్ష పార్టీ నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో గన్నవరం నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలియజేశారు.

# కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,260 మందికి రూ.2.30 కోట్లు

- **వితంతువులకు నూతన పింఛన్ల సొమ్ము రూ.39.56 లక్షలు అందజేత**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01 (మనం న్యూస్)** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,260 మందికి రూ.2.30 కోట్లుతో పాటు వితంతువులకు నూతన పింఛన్ల సొమ్ము రూ.39.56 లక్షలు అందజేసినట్లు మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో 989 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు కాగా, వారికి ఈ నెలలో రూ.39,56,000లు సొమ్మును తాజాగా అందజేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. వివిధ కారణాల వల్ల భర్తలు మరణించిన వితంతువులకు నూతన పింఛన్లు మంజూరయ్యాయి. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం శక్తి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరైన నూతన పింఛన్ సొమ్మును ఆయన కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం లబ్దిదారులైన మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ జి.కొండూరు మండలంలో 160 మందికి రూ.6.40 లక్షలు, కొండపల్లి మున్సిపాలిటీలో 80 మందికి రూ.3.20 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలో 85 మందికి రూ.3.40 లక్షలు, మైలవరం మండలంలో 183 మందికి రూ.7.32 లక్షలు, రెడ్డిగూడెం మండలంలో 178 మందికి రూ.7.12 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలో 303 మందికి రూ.12.12 లక్షలు నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు వివరించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,260 మందికి రూ.2.30 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ పరిధిలో 47,579 మందికి రూ.20.45 కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్ చనుమోలు నారాయణ పాల్గొన్నారు.

# పెద్దవరం గ్రామంలో నూతన వితంతు పెన్షన్ల పంపిణీ

- కూటమి ప్రభుత్వం సంక్షేమ దిశగా అడుగులు
- మేము పనిచేస్తున్నాము ప్రజలలోకి వెళ్తున్నాము .తంగిరాల సౌమ్య



**నందిగామ రూరల్ ,ఆగస్టు 1 .(మనం న్యూస్):** మండలం లోని పెద్దవరం గ్రామంలో నూతన వితంతు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల భారంలో ఉన్నప్పటికీ, ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె పేర్కొన్నారు.ప్రజల మధ్యలో ఉంటూ, వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని, సంక్షేమ పథకాలను అమలు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. నీటి ఎద్దడి లేని ఈ గ్రామంలో సామాజిక భద్రతా పెన్షన్లు, ముఖ్యంగా వితంతు పెన్షన్లు, అర్హులైన వారికి చేరేలా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ కింద వితంతువులకు రూ. 4,000 నెలవారీ పెన్షన్ అందించారు, గత ప్రభుత్వం అందించిన రూ. 3,000 నుండి పెరిగిన మొత్తం. కూటమి ప్రభుత్వం సంయుక్తంగా, రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపులు జరిగాయన్నారు. 2025 బడ్జెట్లో సామాజిక భద్రతా పెన్షన్ల కోసం రూ. 33,100 కోట్లు కేటాయించబడ్డాయని ఆమె తెలియజేశారు .ఇది దేశంలోనే అత్యధికం. ఈ స్కీమ్ కింద 63 లక్షల మంది లబ్ధిదారులు 28 రకాల పెన్షన్లను పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, కూటమి, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. రాష్ట్ర రుణ భారం రూ. 9.74 లక్షల కోట్లుగా ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, పారదర్శకంగా, సాంకేతికతను ఉపయోగించి పెన్షన్ల పంపిణీని సులభతరం చేస్తున్నామని చెప్పారు. 'మేము పనిచేస్తున్నాము, ప్రజలలోకి వెళ్తున్నాము. పెద్దవరం వంటి గ్రామాల్లోని ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాము,' అని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం పేద, బడుగు వర్గాల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని, అలాగే ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇంటూరి సీతారామయ్య, తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు జమ్మలమడుగు విష్ణు, జనసేన పార్టీ నాయకుడు సింగంశెట్టి పవన్ సీనియర్ నాయకులు గుంటుపల్లి కోటేశ్వరరావు ,మార్కపూడి వినోద్, గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీట్ యువర్ డి.ఎస్.పి కార్యక్రమం



**మచిలీపట్నం, ఆగస్టు01 మనం న్యూస్:** కృష్ణాజిల్లా బందరు డి.ఎస్.పి కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు మీట్ యువర్ డిఎస్పి కార్యక్రమం నిర్వహిస్తున్నారని బందరు డిఎస్పి సిహెచ్ రాజా తెలిపారు.ప్రజాసమస్యల పరిష్కారం కోసం బందరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి నేరుగా కలిసి తమ సమస్యలు చెప్పవచ్చని, బాధితులు ఫిర్యాదులను పరిశీలించి, సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బందరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను వివరించేందుకు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

# కొత్త వితంతు పెన్షన్లను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే



- తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబి.రాజేంద్రప్రసాద్

**ఉయ్యూరు జులై 31 (మనం న్యూస్):** ఉయ్యూరు నగర పంచాయతీ 15,17 వార్డుల్లో కూటమి ప్రభుత్వం నూతనంగా ఇస్తున్నటువంటి పెన్షన్లను లబ్ధిదారులకి ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమం గురించి వివరించిన రాజేంద్రప్రసాద్ . ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏదైతే ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా పెన్షన్లు 4000 చేస్తానని, చేసి చూపించారని, అలాగే భర్త పెన్షన్ తీసుకుంటూ చనిపోతే ఆ పెన్షన్ను వెంటనే భార్యకు ఇవ్వాలని ఈరోజు క్రొత్తగా 1,16,000 వేల పెన్షన్లను ఇవ్వడం జరుగుతోందని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి,15 వార్డ్ అధ్యక్షుడు తిరుపతిరావు, రవి, నజీర్, నాగరాజు, రాము,చింతయ్య, శ్రీకాంత్, నరసింహారావు, శేషగిరి పాల్గొన్నారు.

# నెలలో మొదటి రోజే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

- పట్టణంలో కొత్త పెన్షన్ల పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు



**మైలవరం ఆగష్టు 01మనం న్యూస్:** స్థానిక పట్టణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నెలలో మొదటిరోజే టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచన చేసే ప్రభుత్వం రావడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు అంటున్నారు. పట్టణంలో భర్త చనిపోయిన మహిళలకు కొత్త పెన్షన్లను, పెన్షన్ పంపిణీ చేసే అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని పెన్షన్ దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా



- పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ, ఆగష్టు 01 (మనం న్యూస్) :** పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డ ఏడో వార్డులో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ షేక్ అస్మతున్నీసా, షేక్ కౌసరున్నీసాలకు నూతన పింఛన్లు అందచేశారు. మద్దాల రాజారావుకు రూ.15 వేలు పింఛన్ అందచేశారు. ఈ సందర్భంగా మండలంలో 88 మంది వితంతువులకు నూతన పింఛన్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఇంచార్జి ఎంపీడీఓ వనజ, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, ఎంపీటీసీ బొప్పన భాను, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, షేక్ బాబావలీ, లుక్కా శ్రీనివాసరావు, గౌస్ పాల్గొన్నారు.

# ఆమె భవిష్యత్తు మన బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎంహెచ్వో




**మచిలీపట్నం, ఆగస్టు 01,(మనం న్యూస్):** మచిలీపట్నం సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ నందు పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆమె భవిష్యత్తు - మన బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శర్మిష్ట పాల్గొని, వాల్ బ్రోచర్ను ఆవిష్కరించారు.సుకన్య సమృద్ధి ఖాతా అనేది ఆడపిల్ల సంపద పథకం. ఆడ పిల్లల కోసం 2015 జనవరి 22 న ప్రధాని నరేంద్ర మోదీచే ప్రారంభించబడిన ఒక ప్రత్యేక డిపాజిట్ పథకం అని, ఈ పథకం కింద శాతం 8.2వడ్డీ అందించబడుతుంది. దీనికి ఎటువంటి పన్ను లేదని సున్న సంవత్సరాల నుండి 10 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తెలిపారు. కేంద్రం ప్రభుత్వం పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రవేశిపెట్టిన సుకన్య సమృద్ధి పిల్లల చదువుల కోసం వాళ్ల భవిష్యత్ కు ఎంతో ఉపయోగం పడుతుందని తప్పని సరిగా ఈ స్కీం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. మచిలీపట్నం డివిజన్లో 640 గ్రామాలలో ప్రతి ఒక్క ఇంటికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా డోర్ టు డోర్ సర్వే నిర్వహించి బాలికలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. మచిలీపట్నం డివిజన్లో ఎప్పటి వరకు 35,682 సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు నమోదయ్యాయని ఆగస్టు 15 నాటికి 100% పూర్తి అయ్యేలా టార్గెట్ గా పూర్తి చేస్తామని తెలిపారు.

# వివిధ అభివృద్ధి పథకాలను ప్రారంభించిన కూటమి నేతలు




**మచిలీపట్నం, ఆగస్టు 01, (మనం న్యూస్):** అరిసేపల్లి గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టిన కోటి 70 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గ ప్రసాద్, రాష్ట్ర గ్రామ సర్పంచుల సంఘం కన్వీనర్ గల తిమోతి ముఖ్య అతిథులుగా పాల్గొని మాజీ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులు వికలాంగులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయడంతో పాటుగా అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా 60 లక్షల రూపాయల సిసి రోడ్లు, కోటి రూపాయలతో బిటి రోడ్డు, 10 లక్షల రూపాయలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మంచినీరు సరఫరా చేసే శుద్ధి కేంద్రాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చినట్లు తెలిపారు.

# తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహకానికి కృషి చేద్దాం



**ఉయ్యూరు జులై 31 (మనం న్యూస్):** మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గండిగుంట లో జరిగిన వారోత్సవాల్లో సిడిపిఓ బేబీ సుకన్య పాల్గొని లబ్ధిదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిపాలకు మద్దతునిచ్చి స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నారు. తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహకానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తల్లిపాలు బిడ్డ హక్కు అన్నారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా శారీరకంగా మానసికంగా ఆర్థికంగా రక్షణ లభిస్తుందన్నారు.బిడ్డ పుట్టగానే ప్రతి తల్లి ముర్రుపాలు తప్పక తాగించాలని సూచించారు. ముర్రుపాల ద్వారా శిశువులో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. శిశువుకు తొలి టీకా జీవితానికి కవచమని సూచించారు. అంతటి ప్రాధాన్యత కలిగిన తల్లి పాలను బిడ్డకు అందించడంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాఘవమ్మ తో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్, మహిళా సంరక్షణ కార్యదర్శి పాల్గొన్నారు. కలవపాములలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ సరోజినీ పాల్గొన్నారు. అలాగే బోల్లపాడు లో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ తుమ్మూరు గంగారత్నం పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి, ఆరోగ్య శాఖ కార్యదర్శి రోహిణి, వెల్నెస్ సెంటర్ సిహెచ్ఓ శివకృష్ణ తోపాటు పలువురు సచివాలయ ఉద్యోగులు , అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూముల రీసర్వే సద్వినియోగం చేసుకోవాలి



**ఉయ్యూరు జూలై 31 (మనం న్యూస్):** భూమి అనుభవ స్వభావము పేర్లలో అక్షర దోషములు తప్పుగా నమోదైన అధార్/ఫోన్ నంబర్ల సవరణ లేదా కొత్తగా నమోదు, పూర్వార్జితము, కొనుగోలు ద్వారా జరి పిన చేర్పులు, మార్పులు రెవిన్యూ రికార్డులలో సరిచేయుటకు నవంబరు 15 వరకు ప్రభుత్వం ఇచ్చిన గడువులోపల సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ ఎం. సురేశ్ కుమార్ అన్నారు. కాటూరు, కలవపాములలో గురువారం గ్రామసభ నిర్వహించి భూయజమానుల నుండి అర్జీలు స్వీకరించారు. సర్పంచ్ కొడాలి ఆశాజ్యోతి, కార్యదర్శి సుబ్బారావు, రైతులు ఆళ్ల శ్రీకాంత్, కొలుసు పోతురాజు పాల్గొన్నారు.

# విజయవంతంగా రూరల్‌లో పెన్షన్ల పంపిణీ



**మచిలీపట్నం, ఆగస్టు 1, (మనం న్యూస్) :** కానూరు పంచాయితీ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు శ్రీ గోపు సత్యనారాయణ( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) ఆధ్వర్యం లో ఎన్‌టీఆర్ ఖభరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన విధంగా ఇంటి ఇంటికి పెన్షన్ పంపిణి కార్యక్రమం కానూరు గ్రామంలో ఉదయం 6.30 గంటల నుంచి ప్రారంభించడం జరిగింది.ఇందులో భాగంగా కానూరు గ్రామంనకు 439 పెన్షన్లకు గాను 20.13 లక్షలు కానూరు గ్రామంనకు విడుదల చేయడం జరిగింది. తెల్లవారుజామునే పెన్షన్ను ఇవ్వడంతో కానూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం గారికి కృతజ్ఞతలు తెలియచేసారు. సదరు ప్రోగ్రాంకి పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర రావు ,జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , చెక్క ఏడుకొండలు , బొమ్మిడి పెద ఏడుకొండలు ,పీత రాము ,బొలిశెట్టి నాని , వంక కాశీ, జొన్నల నాగమల్లేశ్వరి రావు , సిద్దిరెడ్డి పాండురంగారావు , జొన్నల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలకు మ్యూజిక్ సిస్టం అందించిన సామినేని



**విజయవాడ ఆగస్టు 1మనం న్యూస్** విజయవాడలోని విజయ మేరీ అందుల పాఠశాలకు జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన సతీమణి సామినేని విమల భాను మ్యూజిక్ సిస్టమును అందించారు.ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను విజయవాడలోని గుణదల రోడ్డు నందు ఉన్న విజయ మేరీ అంధుల స్కూల్ ను సందర్శించారు.శనివారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినం పురస్కరించుకొని పిల్లల సమక్షంలో కేకును కట్ చేసి పండ్లు, స్వీట్స్ ను పంపిణీ చేశారు. పిల్లల కోరిక మేరకు విమల భాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యూజిక్ సిస్టం ఫౌండేషన్ చైర్మన్ విమల భాను పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ హాస్పిటల్ సీఈవోడాక్టర్ శ్రీ తేజ , నందిగామ జనసేన పార్టీ ఇంచార్జ్ తంబపల్లి రమాదేవి,,జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విరమించుకున్న పంచాయతీ కార్మికులు

**మైలవరం ఆగష్టు 01మనంన్యూస్:** స్థానిక మండలం, మైలవరం గ్రామంలో కార్మికురాలు భవానిపై ఆవేశపూరితంగా చేయి చేసుకున్న కటారి ఉమామహేశ్వరరావు షెడ్డు ఉమా పెద్దల సమక్షంలో బహిరంగంగా భవానీకి క్షమాపణలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మా తోటి పంచాయతీ కార్మికురాలు ఎస్టీ సోదరి భవానీ పై జరిగిన దాడిని ఖండిస్తూ, మాకు ఇంత తోడ్పాటుని సహాయ సహకారాలు అందజేసిన మైలవరం ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు నుండి బంద్ విరమింప చేసుకొని యధావిధిగా మా విధులు నిర్వహిస్తామని పంచాయతీ కార్మికులందరూ తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు పంపిణీ



**మైలవరం ఆగష్టు 01మనం న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం మెంబర్ బండి నరేష్ కుమారుడు రఘురాం పుట్టినరోజు సందర్భంగా వితరణగా ఇచ్చిన ట్రైసైకిళ్లను వెల్వాడం గ్రామానికి చెందిన ఇద్దరు వికలాంగులకు స్థానిక ఎస్వీఎస్ హౌస్ నందు లయన్స్ పూర్వపు గవర్నర్ లయన్ ఎస్ వి ఎన్.నివృత్ రావు అందజేశారు. ఈ సందర్భంగా నివృత్ రావు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా బండి నరేష్ వికలాంగులకు ట్రై సైకిల్ అందజేయడం మంచి కార్యక్రమం అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు, వికలాంగ విద్యార్థులకు అన్నదానం, రక్తదానం, ఉచిత కంటి పరీక్షలు, డయాలసిస్ సెంటర్లనుఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా లైన్స్ క్లబ్ ద్వారా సేవలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ జాస్తి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు చనుమోలు నాగభూషణం, సెక్రటరీ శీలం రామిరెడ్డి, ట్రెజరర్ చలవాది హరీష్ కుమార్ గుప్తా, సీనియర్ లైన్ మెంబర్లు సిహెచ్ బాలగోపాల్ రెడ్డి, గొల్లపూడి వెంకటేశ్వరరావు, మేడసాని కిషోర్, తాడేపల్లి వెంకటేశ్వరరావు, ఏ చంద్రం, కోయ శ్రీనివాసరావు, రంగారావు, నాగ ప్రసాద్, ప్రసాద్ మాస్టారు, ఎస్వీ రాంప్రసాద్, లక్ష్మీ గణేష్, పామర్తి నరేష్, చిట్లూరి శ్యామ్, బి కొండలరావు, ఉదయ్‌పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ .ఓ .సీ అందజేత



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 01(మనం న్యూస్)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేశారు. 38వ డివిజన్ రావి చెట్టు ప్రాంతానికి చెందిన షేక్ ఫారుక్ (37) గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో మాజీ కార్పొరేటర్ షేక్ అబ్దుల్ ఖాదర్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 1 లక్ష 80 వేల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.కూటమి నేతలు షేక్ అబ్దుల్ ఖాదర్, తమ్మిన లీలా కరుణాకర్,మైలవరపు కృష్ణ, మైలవరపు మాధురి లావణ్య, తిరుపతి అనూష, కోటేశ్వరరావు,కరీముల్లా, షకీర్ పాల్గొన్నారు.

# ప్రయాణికులకు అసౌకర్యం కలగనివ్వం



- **ఆర్టీసీ డి ఎం కే. హనుమంతరావు**

**అవనిగడ్డ, ఆగష్టు 01 (మనం న్యూస్) :** ప్రయాణికులకు అసౌకర్యం కలగనివ్వమని అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన చల్లపల్లి బస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15 వ తేదీ నుండి ప్రయాణికుల సంఖ్య పెరగనున్న నేపథ్యంలో బస్ స్టాండ్ లలో వారికి అందించాల్సిన సౌకర్యాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డిపో పరిధిలోని అన్ని బస్ స్టేషన్లను పరిశీలించి బస్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు, ఫ్యాన్లను, టాయిలెట్స్ వాటి పనితీరు మెరుగుపరిచేందుకు సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు వివరించారు. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో కూచిపూడి, మొవ్వ, చల్లపల్లి బస్ స్టేషన్లను సందర్శించి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు సిబ్బందికి సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలక్ష్మి, సూపర్ండెండెంట్ పి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో స్పౌజ్ పెన్షన్లు పంపిణీ



- **బాపులపాడు మండలంలో పండుగ వాతావరణం**

**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 1 ( మనం న్యూస్ ):** గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాలతో బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలో కొత్తగా మంజూరు చేసిన స్పౌజ్ పెన్షన్లు కూటమి నాయకులు శుక్రవారం ఉదయం అందజేశారు. పండుగ వాతావరణంలో అందించిన ఈ కార్యక్రమానికి జెడ్ పి టి సి మాజీ సభ్యులు వేగిరెడ్డి పాపారావు ,ఎం పి టి సి మాజీ సభ్యులు ప్రత్తిపాటి ప్రమీలారాణి, తెలుగు దేశం పార్టీ నాయకులు కొత్తూరు ఆంజనేయులు, సింగవరపు దుర్గా ప్రసాద్ , బండారు సత్యనారాయణ, ఆరేపల్లి సుబ్బారావు, సచివాలయం కార్యదర్శి మాదు రామకృష్ణ, జనసేన వీరమహిళ బండారు లక్ష్మి ప్రసన్న, కొత్తూరు రేఖ, వేములకొండ నాగరాజు,ఉపసర్పంచ్ మజ్జి దీవేనకుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. మండలకేంద్రమైన బాపులపాడు లో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు,టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వేలేరు గ్రామంలో వేములపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై సి పి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎవరైతే పెన్షన్ దారులు చనిపోయారో వారి భార్యలకు నేటి వరకు పెన్షన్ రాని పరిస్తితి ఏర్పడిందని అన్నారు.

# పారామౌంట్ ఇండస్ట్రీస్ను సందర్శించిన కేడీసీసీ బ్యాంకు చైర్మన్



**పెనుగంచిప్రోలు ఆగస్టు 1 (మనం న్యూస్)** పెనుగంచిప్రోలు మండల పరిధిలోని కొనకంచి క్రాస్ రోడ్లో గల పారామౌంట్ ఇండస్ట్రీస్ను తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రాఘురామ్ శుక్రవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల పారామౌంట్ కంపెనీలో చోటుచేసుకున్న కొన్ని దురదృష్టకర సంఘటనలపై విచారం వ్యక్తం చేశారు. కొన్ని ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, ఇటువంటి అనుచిత ప్రవర్తనను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తెలిపారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల నిర్లక్ష్యచర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వంలో అవినీతి అధికారులకు స్థానం లేదని తేల్చి చెప్పారు.ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని చెప్పారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగం పూర్తిగా నాశనం అయ్యిందని, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టేందుకు వెనకడుగు వేసినట్లు చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో, మళ్లీ పారిశ్రామిక రంగం ఉత్తేజాన్ని పొందుతోందని, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతుందని నెట్టెం రఘురాం వివరించారు. ఈ సందర్భంగా ఆయన పారామౌంట్ సంస్థ అధినేత వెనిగళ్ల సురేష్ బాబు సేవలను ప్రశంసించారు. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చి, ఎంతో కష్టపడి పరిశ్రమను స్థాపించి, స్థానికంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ ద్వారా 400కు పైగా స్థానిక కుటుంబాలు మరియు ఇతర జిల్లాల నుండి వచ్చిన 300 కుటుంబాలు, మొత్తంగా 700కు పైగా కుటుంబాలు జీవనాధారాన్ని పొందుతున్నాయన్నారు. కంపెనీ విస్తరణ పనులను పరిశీలించిన అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి మద్దతును ప్రకటించారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చేసి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. అలాగే కంపెనీ సిబ్బంది, ఉద్యోగులు తమ తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. వెనిగళ్ల సురేష్ బాబు వ్యక్తిగతంగా అందుబాటులో లేకపోయినా, ఫోన్ ద్వారా నెట్టెం రఘురాం తో మాట్లాడారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలపై ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ, మద్దతు ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు.

# దోమల నిర్మూలనకు ఫ్రైడే- డ్రై డే




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 01 (మనం న్యూస్)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు ఫ్రైడే- డ్రైడే కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ఉదయం 40 డివిజన్ లోని, గాంధీ బొమ్మ సెంటర్, ప్రభుత్వ బాలికల హాస్టల్ నందు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు విఎంసి సిబ్బంది . కీటక జనిత వ్యాధుల అవగాహనలో భాగంగా వివిధ రకాల దోమ కాటు వలన కలిగే వ్యాధులపై, దోమ జీవిత చక్రము దశలు, దాని నివాస ప్రాంతములను వివరించారు. ప్రాణాంతకమైన డెంగ్యూ వ్యాధిని కలిగించే ఈడీస్ దోమ, మన ఇల్లు పరిసరాలలో గల చిన్న చిన్న నీటి వనరులలో ఒక్కో దోమ సుమారు 200 గుడ్లు పెట్టి వృద్ధి చెందుతుందని, అలాగే మూతలు లేని ఇల్లు, ఇంటి పరిసర నీటి నిల్వలలో అనాఫిలస్ దోమ గుడ్లు పెట్టి వృద్ధి చెందుతుందని, ఇది మలేరియా వ్యాధి కారకమవుతుందని, వీధి కాలువలోని మురుగు నీటిలో బోదకాలు వంటి వ్యాధులు కలిగించే క్యూలెక్స్ దోమ వృద్ధి చెందుతుందని, క్యూలెక్స్ దోమ కాటు వలన బోధ వ్యాధి లేదు కనుక నొప్పి మంట వంటి చిరాకు మాత్రమే కలుగుతుందని కానీ మంచి నీటి వనరులలో పెరిగే ఏడిస్, అనాఫిలస్ దోమలు ప్రమాదకర వ్యాధులకు కారణమవుతున్నాయని, కనుక ఇల్లు, ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వాల పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు జండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ బయాలజిస్ట్ కామేశ్వరరావు, సహాయ వైద్యాధికారి అన్నపూర్ణ, సానిటరీ సూపర్వైజర్, మలేరియా ఇన్స్పెక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది , సబ్ యూనిట్ ఆఫీసర్ పర్యవేక్షణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్

- 907 .83 కేజీల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ సీజు
- రు.3,45,700 రూపాయలు అపరాధ రుసుము వసూలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 01(మనం న్యూస్)** జూలై 25 నుండి 31 వరకు మూడు సర్కిల్స్ పరిధిలో 907 .83 కేజీల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ సీజు చేశారు. రు.3 లక్ష 45 వేల 700 రూపాయలు అపరాధ రుసుము వసూలు చేశారు. ప్రజారోగ్యం సిబ్బంది. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా అమలు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. సురేష్ బాబు మూడు సర్కిల్ పరిధిలోను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ల రైడ్ నిర్వహించారు ప్రజారోగ్య సిబ్బంది. అందులో భాగంగా సర్కిల్ 1 లో 3 టీములు సర్కిల్ 2 లో మూడు టీములు సర్కిల్ 3 లో 4 టీములు మొత్తం పది టీములు ఏర్పాటు చేసి సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకం మరియు అమ్మకం పై గవర్నమెంట్ వారి ఉత్తర్వులు ప్రకారం ప్లాస్టిక్ అంతం చేయడానికి ప్రతిరోజూ వారికి కేటాయించిన ఏరియాలలో తిరుగుతూ ప్లాస్టిక్ వాడకం, అమ్మకం మరియు హోల్సేల్ షాపులు వారు పైన తనిఖీ చేసి, వారి దగ్గర ఉన్న సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను సీజ్ చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా విజయవాడ నగరపాలక సంస్థ ఉండాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించగా, ఆ ఆదేశాలను విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కచ్చితంగా నిషేధించాలని సిబ్బందికి విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన మరియు జోనల్ కార్యాలయాల్లో అవగాహన కల్పించారు. గవర్నమెంట్ ఉత్తర్వులు ప్రకారము బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడాలని, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడటం వల్ల అనేక రకమైన అనారోగ్య సమస్యలు కలుగుతుందని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లలో వేడివేడి పదార్థాలు లైన కాఫీ, టీ మరియు కర్రీ పాయింట్లు అన్ని చోట్ల ఇవి వినియోగిస్తున్నారు. వీటివలన మైక్రో ప్లాస్టిక్ మన శరీరంలోకి వెళ్లి అనేక రకములైన వ్యాధులకు గురి అవుతున్నారని, సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ భూమిలో కరిగిపోవటానికి చాలా సంవత్సరాలు పడుతుందని, భూ జల కాలుష్యం జరుగుతుందని, పశుపక్షాదులు వాటిని తినటం వలన మరియు నదులలో కలపటం వలన జలచరాలకు కూడా ఇబ్బంది కలుగుతుందని ప్రజలు గమనించి సహకరించాలని వ్యాపారస్తులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం లేదా అమ్మకం పై మొదటిసారి హోల్సేల్ షాప్ వారి దగ్గర చట్ట ప్రకారము అపరాధ రుసుము విధించి, రెండోసారి దానికి రెట్టింపు విధించి, మూడోసారి వారి షాపు లైసెన్సును రద్దు చేస్తారని తెలిపారు.

# 15వరకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్

- అసాధారణ ప్రతిభా విజయాలు కలిగిన చిన్నారులకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్
- కేంద్ర ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి త్రిప్తి గుర్హ

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 01 (మనం న్యూస్):** వివిధ రంగాలలో పిల్లల అసాధారణ విజయాలను గుర్తించి వారిని అభినందించడానికి భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ వంటి ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును బహుకరంచనుందని కేంద్ర ప్రభుత్వ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి త్రిప్తి గుర్హ తెలిపారు. యువతకు మార్గదర్శకత్వం వహించడానికి ఏర్పాటు చేయబడిన ఈ అవార్డును ధైర్యం, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళ సంస్కృతి మరియు సైన్స్ టెక్నాలజీ అనే నాలుగు విభాగాల కింద అందించనున్నది. ఈ రంగాలలో నైపుణ్యం మరియు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు (జూలై 31 నాటికి) నామినేట్ కావడానికి అర్హులని త్రిప్తి గుర్హ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు ఎంపిక ప్రక్రియను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మరియు ఇతర సంబంధిత సంస్థల నుండి నామినేషన్లను స్వీకరిస్తారని, నామినేషన్లు/ సిఫార్సులు ఆన్లైన్లో భారత ప్రభుత్వం రూపొందించిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (ఙ్టిఇటు//ౄర్టీటఛీటజౌరి.జీ) ద్వారా మాత్రమే స్వీకరించబడతాయని త్రిప్తి గుర్హ స్పష్టం చేసారు. ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో నామినేషన్లు అందుతున్నప్పటికీ, అర్హులైన చాలా మంది పిల్లలు ప్రజల్లో గుర్తింపు కోరుకోకపోవడంతో వారి ప్రతిభ కనుమరుగవుతుందని, కావున సాధ్యమైనంత ఎక్కువగా అర్హులైన పిల్లలను గుర్తించడంలో సమిష్టి ప్రయత్నాలు చేయాలని మరియు వారికి అనుకూలంగా తగిన నామినేషన్లు చేయాలని కేంద్ర ప్రభుత్వ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ కోరుతున్నది. కోసం నామినేషన్లను సులభతరం చేయడానికి ఒక్కో విభాగం కొరకు ఒక్కో ప్రత్యేక లాగిన్ ఐడి లను కేటాయించబడిందని, సిఫార్సులను ఖరారు చేసేటప్పుడు, ఈ క్రింది అంశాలను నిర్ధారించుకోవాలని సూచించారు. 1. సిఫార్సు చేయబడిన పిల్లలు జాతీయ స్థాయి అవార్డుకు అర్హులా కాదా, వారి విజయాలలో భాగంగా ప్రజా సేవ కూడా మిళితమై ఉందా లేదా అని పరిశీలన చేయాలి. 2. బాలికలు, బలహీన వర్గాలు,ఎస్సీ/ఎస్టీ సంఘాలు మరియు దివ్యాంగుల నుండి ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేయాలనీ త్రిప్తి గుర్హ సూచించారు. భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కోసం ఆన్లైన్ నామినేషన్లు/సిఫార్సులు 1 ఏప్రిల్, 2025 నుండి ప్రారంభమయ్యాయి మరియు నామినేషన్లకు చివరి తేదీ 31' జూలై వరకు ఉండగా నామినేషన్ల స్వీకరణ గడువు 15 ఆగష్టు వరకు పొడిగిస్తూ సంబంధిత మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కావున ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కింద గుర్తింపు పొందాల్సిన అత్యుత్తమ విజయాలు, ప్రతిభ కలిగిన పిల్లలను నామినేట్ చేయడాన్ని అన్ని శాఖల వారు ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి త్రిప్తి గుర్హ కోరారు.



# వృద్ధురాలికి వీల్ చైర్ బహుకరణ



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 01(మనం న్యూస్)** విజయవాడ 43వ డివిజన్, ఏకలవ్య నగర్ కు చెందిన కనుమర్లపూడి భ్రమరాంబ ( 66 ) కు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో వీల్ చైర్ ను బహుకరించారు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో తో కలిసి అందజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయ శాఖ, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు, వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉపకరణాలను అందజేస్తున్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని నిరూపిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జనసేన పార్టీ 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష వృద్ధురాలికి వీల్ చైర్ ను అందజేయాలని ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేయగా వీల్ చైర్ ను అందించారు.నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు భ్రమరాంబకు వీల్ చైర్ అందించడంతో ఆవిడ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపింది..

# షూటింగ్ కోసం ప్రణాళికను సిద్ధం చేయండి

- విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 01(మనం న్యూస్)** పటమట సి ఆర్ కె స్టేడియం లో షూటింగ్ కోసం ప్రణాళికను సిద్ధం చెయ్యమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్డు వద్ద గల డిఆర్ఆర్ ఇండోర్ స్టేడియం, పటమట లో గల చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో, షూటింగ్ విభాగానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయటం కోసం ప్రణాళికను సిద్ధం చేయాలని, నగర పరిధిలో గల స్టేడియం అన్నిటిలోనూ ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని, ప్రజలు శారీరక మరియు మానసిక వికాసానికి వచ్చే ప్రదేశాలలో ఒకటైన స్పోర్ట్స్ స్టేడియంలలో వారికి అన్ని రకాల సౌకర్యాలను అందించాలని, అన్నారు. ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే పూర్తిచేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ ని ఆదేశించారు. ఈ పర్యటనలో డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంచార్జి మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# మీకేం కావాలన్నా నాకు తెలపండి

- విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 01(మనం న్యూస్)** నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులున్న తమకు నేరుగా తెలుపువచ్చని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఎంజి రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, పటమట, బెంజ్ సర్కిల్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ప్రతిరోజు వ్యర్థాలు సేకరించే సమయంలో ఏమన్నా ఇబ్బందులు కలుగుతుందా, పనిముట్లు, తోపుడుబండ్లు సరైనవి ఉన్నాయా వంటి విషయాలపై పారిశుధ్య కార్మికులను అడిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వ్యర్థ సేకరణలో తడి చెత్త, పొడి చెత్త, హానికారక వ్యర్థాలను విడివిడిగా సేకరించాలని, ఇంటి వద్దనే వ్యర్థాలను విభజించి పెట్టాలని నగర ప్రజలకు తెలియపరచాలని అన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా తాము వెనకాడబోమని కమిషనర్ అన్నారు.

# సీఎం రైతు పక్షపాతి

మొదటి పేజీ తరువాయి

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 01 (మనం న్యూస్):** జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న నీటి పన్ను బకాయలపై 85 కోట్ల వడ్డీని కూటమి ప్రభుత్వం మాఫీ చేయడం పై రాష్ట్ర రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, చంద్రబాబు రైతు పక్షపాతి అన్నారు.అన్నదాత సుఖీభవ రేపటి నుంచి రైతులు ఖాతాలో జమవుతుందని, కేంద్రం ఇచ్చే 2000 తో కలిపి 7000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ కు 450 కోట్లు విడుదల చేయడంపై సాగు రైతులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు అన్నారు. రబీ లో కొన్న ధాన్యాన్ని కూడా కూటమి ప్రభుత్వం 24 గంటల్లోనే రైతులు ఖాతాలో డబ్బు జమ చేయడం జరిగిందని తెలిపారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు పడ్డ బకాయిలను 2000 కోట్ల రూపాయలను, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా జగన్ రెడ్డి విఫలం చెందాడని అన్నారు. జగన్ రెడ్డి రైతు ద్రోహిగా చరిత్రలో నిలిచిపోయాడని అన్నారు.

# గౌరవప్రద జీవితానికి ఎన్టీఆర్ భరోసా

- **అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పెన్షన్ల పంపిణీ**
- **జిల్లా ప్రత్యేక అధికారి, సీసీఎల్ఏ జి.జయలక్ష్మి**



**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 01 (మనం న్యూస్):** పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వీలుకల్పిస్తున్నాయని ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి, సీసీఎల్ఏ జి.జయలక్ష్మి అన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని 22వ డివిజన్ భ్రమరాంబపురంలో సీసీఎల్ఏ జయలక్ష్మి అధికారులతో కలిసి లబ్దిదారులకు సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకొని.. ఏవైనా సమస్యలు ఉంటే చెప్పండని అన్నారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్లవద్దే అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా 2,30,688 మంది లబిద్దారులకు రూ. 99.41 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆగస్టు నుంచి జిల్లాలో 4,138 స్పౌజ్ పెన్షన్లు (రూ. 1.65 కోట్లు) మంజూరైనట్లు ప్రత్యేక అధికారి జయలక్ష్మి తెలిపారు. ఆత్మీయతతో పలకరించి పెన్షన్లు అందించి: శుక్రవారం విజయవాడ అర్బన్ పరిధిలోని పటమటలంకలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ వారి కష్ట సుఖాలను అడిగితెలుసుకున్నారు. కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్లకు సంబంధించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు కూడా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు.

# బంగారు కలలకు రోజా రంగుల రెక్కలు

- **పీ4లో మేము సైతమంటూ ముందుకొచ్చిన రోజ్ సొసైటీ**



**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 01 (మనం న్యూస్)** మా మనసూ బంగారమేనని.. రాష్ట్ర ప్రభుత్వ పేదరిక నిర్మూలన మహాయజ్ఞమైన పీ4లో మేమూ భాగస్వాములమవుతామని.. తమ బాధ్యతగా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, ఆ కుటుంబాలకు అండగా ఉంటామంటూ రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ముందుకొచ్చారు. శుక్రవారం సొసైటీ ప్రతినిధులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ పీ4 విధానం విశిష్టతను వివరించారు. స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని, 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్నివిధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమాజం అండతో ఎదిగిన వారు సామాజిక బాధ్యతగా తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే గొప్ప ఆలోచనతో బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకొస్తున్నారన్నారు. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇప్పటికే 4,279 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చి 33,505 కుటుంబాలను దత్తత తీసుకున్నారని వివరించారు. పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు రెడ్క్రాస్, రోటరీ, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) తదితర సంస్థలూ ముందుకొచ్చాయన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది స్వచ్ఛందంగా ముందుకురావాల్సిన అవసరముందని.. ప్రభుత్వ పిలుపునకు స్పందించి పీ4లో భాగమయ్యేందుకు ముందుకొచ్చిన రోజ్సొసైటీకి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్ను కలిసిన వారిలో సొసైటీ అడ్వైజరీ ఛైర్పర్సన్ డా. అడుసుమిల్లి సీతామహాలక్ష్మి, ప్రెసిడెంట్ సూరపనేని ఉషారాణి, సెక్రటరీ ఘంటసాల లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎ.రత్నలక్ష్మి, కంచర్ల శుభ, అట్లూరి సుమబిందు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య చరిత్ర చిత్రపటాన్ని ఆవిష్కరించిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్

**మచిలీపట్నం, ఆగస్టు 01 (మనం న్యూస్)** మువ్వన్నెల జెండా రూపకర్త స్వతంత్ర సమరయోధులు, తెలుగు వారు కృష్ణాజిల్లా వాసి కావడం ఇక్కడ వారందరికీ గర్వకారణమని కృష్ణాజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. పింగళి వెంకయ్య ఆగస్టు 2 వ తేదీన 147వ జయంతి సందర్భంగా వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ ఛాంబర్ లో పింగళి వెంకయ్య చరిత్ర తెలియజేసే చిత్రపటాన్ని గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర్ రావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఇలాంటి మంచి కార్యక్రమం భావితరాలకు తెలిసే విధంగా చేపడుతున్న వెలుగు ఫౌండేషన్ అభినందించారు. అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ పింగళి వెంకయ్య చరిత్ర తెలియజేసే చిత్రపటాన్ని ప్రతి విద్యాలయాల్లో, గ్రంథాలయాల్లో ఏర్పాటు చేయునట్లు తద్వారా భావితరాలకి పింగళి వెంకయ్య చరిత్ర తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి పి శంకర్ నాద్ వెలుగు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రేపల్లే.వసంతరావు, జగ్గారావు, పి. హరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎజైల్ సెక్యూరిటీ సిబ్బందికి ఇది కొత్త కాదు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 01 (మనం న్యూస్):** దుర్గ గుడిలో ఉద్యోగికి అయితే ఒక న్యాయం, సాదారణ భక్తుడు అయితే మరో న్యాయం. ఇది విజయవాడ ఇంద్రకీలాద్రిపైన వేంచేసి ఉన్న సాక్షాత్తు కనకదుర్గమ్మ గుడిలో జరుగుతున్న విచిత్ర అన్యాయం. గతంలో దుర్గ గుడిలో ఇంజనీరింగ్ సెక్షన్ లో ఓ ఉన్నతాధికారిని ట్రాఫ్ చేసిన ఎజైల్ సెక్యురిటీ సంస్థకు చెందిన ఓ మహిళా సెక్యురిటీ సిబ్బంది అతని ఫోటోలను సైతం అసభ్యకర రీతిలో ఓ పత్రికలో వేయించడంతో ఆ అధికారిని కాపాడేందుకు నానా యత్నాలు చేసిన దుర్గ గుడి అధికారులు ఎజైల్ సెక్యురిటీ మహిళా సిబ్బందిని యుద్ద ప్రాతిపధికన విధులనుండి తొలగించారు. కానీ ఓ భక్తుడి పైన ఎజైల్ సెక్యురిటీ సంస్థకు చెందిన మహిళా సిబ్బంది దాడి చేసిన ఘటనలో భక్తుడి పైనే పోలీసులకు పిర్యాదు చేయించి, ఎజైల్ సెక్యురిటీ సంస్థ కు చెందిన మహిళా సిబ్బందిని కాపాడేందుకు దుర్గ గుడి అధికారులు నానా యత్నాలు చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సిసి ఫుటేజీ రూములోకెళ్లి మొబైల్ ఫోన్ లో రికార్డు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేసినా చర్యలు తీసుకోని దుర్గ గుడి అధికారులు ఒక భక్తుడికి జరిగిన అన్యాయంలో ఎందుకు కాలయాపన చేస్తున్నారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఘటన జరిగిన రోజున సిసిటివి రూములోఉన్న సిసి కెమేరా వీడియోను పరిశీలిస్తే నిజా నిజాలు తెలుస్తాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కానీ ఇఒ ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారో అర్ధం కావడంలేదంటూ పలువురు పెదవి విరుస్తున్నారు. ఒకప్పుడు దుర్గ గుడి ఉద్యోగి పైన, ఆ తరువాత భక్తుడి పైన మహిళలను అడ్డుపెట్టుకోవడం ఎజైల్ సెక్యురిటీ సంస్థకు కొత్తేమీ కాదనే వాధనలు వినిపిస్తున్నాయి.

## లీకేజీ వీరున్ని కాపాడే ప్రయత్నాలు....



కమీషనర్ ఆధేశాల ప్రకారం ఎన్నామార్, ఉద్యోగులయినా కానీ 3 నెలలుకు మించి ఒకే ప్రదేశంలో ఉండకూడదు. కానీ గణేష్ అనే ఉద్యోగు గత కొన్ని సంవత్సరాల నుండి సిసి టివి రూములో సిసి పుటేజిని పరిశీలన ఉద్యోగిగా కొనసాగడానికి కారణాలు అక్కడ ఉన్న కొంతమంది అధికారులుకు కొమ్ముకాస్తున్నందువలననే వాధనలు లేక పోలేదు. ఓ భక్తుడి పైన ఎజైల్ సెక్యురిటీ మహిళా సిబ్బంది అమానుషంగా దాడి చేసిన సిసి పుటేజీని మొబైల్ ఫోన్ లో కంప్యూటర్ మోనిటర్ పైన రికార్డింగ్ చేసి, సోషల్ మీడియా వేదికగా వైరల్ చేసిన విధానంలోనే ఇది కుట్రపూరితంగా చేసినదని తెలుస్తుంది కుట్రపూరితంగా చేసిన పని కాకపోతే సిసి పుటేజ్ ని రికార్డు చేయడం ఎంత పెద్ద చెత్త విరుద్ధమని తెలిసి కూడా సీసీ పుటేజ్ ని రివైండ్ చేసి మరి రికార్డు చేశారు దీనిబట్టే అర్థమవుతుంది ఇది కుట్రపూరితంగా చేసిన పని అని ఘటనలో సంచలన న్యాయవాది సలీం దుర్గ గుడి ఇఒ శీనా నాయక్ కు లీగల్ నోటీసులు పంపడంతో అసలు సిసి పుటేజీని కంప్యూటర్ మోనిటర్ పైన ఆన్ చేసి రికార్డు చేసిన వ్యక్తి ఎవరు అనే విషయం పైన విచారన చేసే సమయం కూడా ఇఒ శీనా నాయక్ కు లేక పోవడం విశ్మయాన్ని కలిగిస్తుంది. ఘటన జరిగిన తరువాత 90 రోజుల దాటితే దుర్గ గుడిలోని సిసి పుటేజీ కనుమరుగవుతాయనే నమ్మకంతోనే కాల యాపన చేస్తున్నారనే వాధనలు వినిపిస్తున్నాయి. సిసి టివి రూములో మొబైల్ ఫోన్ తో ఎవరు రికార్డు చేశారనే విషయం కూడా సిసి పుటేజీలో నమోదవుతుందనే విషయాన్ని దుర్గ గుడి అధికారులు గోప్యంగా ఉంచుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీడియోలు మొబైల్ ఫోన్ లో రికార్డు చేస్తున్న సమయంలో రికార్డు చేస్తున్న వారి మాటలు కూడా రికార్డు అయ్యాయి. అయినా వారిని గుర్తించక పోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటో అర్ధం కావడం లేదని భక్తులు అంటున్నారు.ఇప్పుటికైనా కాలయాపన చేయకుండా తక్షణమే ఇఒ సిసి పుటేజీ రూముకెళ్లి అక్కడ ఏం జరిగింది,, అక్కడకు ఎవరు వచ్చారు..? అనే విషయాలను ఆ రూములో ఉన్న సిసి కెమేరాలను పరిశీలిస్తే నిజా నిజాలు వెలుగులోకి వస్తాయని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దుర్గ గుడిలో భక్తుల పైన జరుగుతున్న వరుస దాడులతో భక్తులు తీవ్ర భయాంధోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఇఒ శీనా నాయక్ దోషులను కఠినంగా శిక్షించాలని భక్తులు కోరుతున్నారు.

# జగ్గయ్యపేటలో అట్టహాసంగా ప్రారంభమైన సిపిఐ జిల్లా మహాసభలు

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ**
- **జగ్గయ్యపేటలో సిపిఐ శ్రేణుల భారీ ర్యాలీ**

**జగ్గయ్యపేట, ఆగస్టు 1మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ యన్.టి.ఆర్ జిల్లా ద్వితీయ మహా సభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు మహ్మద్ మన్సూర్ స్మారక స్థూపాన్ని రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆవిష్కరించారు.అనంతరం జగ్గయ్యపేట పట్టణంలో గల కోదాడ రోడ్డు లో ఆర్.టి.సి డిపో వద్ద నుండి యన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా కమలథియేటర్, బస్టాండ్ మీదుగా బలుసుపాడు సెంటర్ పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభ వేదిక వరకు సిపిఐ పార్టీ భారీ ర్యాలీ చేపట్టింది. ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ,సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్,సిపిఐ జాతీయ నాయకులు అక్కినేని వనజా,మాజీ యం.యల్.సి జెన్ని విల్సన్,ఎఐవైయఫ్ జాతీయ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర,జగ్గయ్యపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వరక్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నీలకంఠం ప్రసాద్,మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్, షేక్ కరీం,భోగ్యం నాగులు,మహ్మద్ అసదుల్లా మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు,పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



